

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



1 వరంగల్ హనుమకొండ | జయశంకర్ భూపాలపల్లి జనగామ, మహబూబాబాద్ ములుగు
సోమవారం 02.01.2023



ఆటోమొబైల్ రంగంలో 'కింగ్'...

- విక్రమార్కుడిలా వ్యాపారం...
- అన్నదాతకు అందుబాటులో వ్యవసాయ పరికరాలు
- సీపీఐ(ఎం) పార్టీకీ, వ్యవసాయానికి చేదోడుగా...
- అన్న బాటలోనే... అంచలంచలుగా ఎదిగిన 'గుర్రం పుల్లారావు'

అతనో సాధారణ రైతు కుటుంబంలో పుట్టాడు. బతుకుదెరువు నిమిత్తం ఆయన అన్నతో పాటు ఇక్కడి ఏజెన్సీ ప్రాంతానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ఓంగోలు జిల్లా నుంచి 1992 లో వచ్చాడు. అంచలంచలుగా ఎదిగి అందరి మన్ననలు పొందాడు. ఏజెన్సీ వ్యవసా యనికి అనుగుణంగా.. వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉంచుతూ రైతులకు అందు బాటు ధరలో అందిస్తూ ఆటోమొబైల్ వ్యాపా రంలో కింగ్‌గా... ఏజెన్సీ వ్యసాయంలో రైతులకు అండగా నిలుస్తున్నాడు. ఆయనే వెంకటా పురం మండలానికి చెందిన 'గుర్రం పుల్లారావు'. నూతన సంవత్సరం సందర్భంగా ఆయన ఎదిగిన తీరు అందరికీ ఆదర్శప్రాయం. వివరాల్లోకెళ్తే...



నవతెలంగాణ - వెంకటాపురం

వెంకటాపురం మండల కేంద్రంలో పుల్లారావు ఆయన అన్న గుర్రం వెంకటేశ్వరరావుతో కలిసి అతి తక్కువ పెట్టు బడితో శ్రీవెంకటేశ్వరా ఆటోమొబైల్స్ షాప్ ప్రారంభించారు. ఇది నేడు అందరికి సుపరిచితమైంది. ఆటోమొబైల్స్ సామాగ్రితో పాటు వ్యవసాయ అనుబంధ పరికరాలు, సంబంధిత వస్తువులు అందుబాటు ధరలకు విక్రయిస్తుండడం విశేషం. వ్యాపారం కొనసాగే క్రమంలోనే గుర్రం వెంకటేశ్వరరావు ఆకస్మికంగా మరణించారు. దీంతో తీవ్ర మనోవేదనకు గురై వ్యాపారాన్ని వదిలేద్దామనుకున్నాడు. అదే సమయంలో ఆయన కుటుంబ సభ్యులు, బంధు మిత్రుల సూచనల మేరకు అదే వ్యాపారాన్ని తిరిగి కొన సాగించి వ్యాపారాన్ని మరింత విస్తృతం చేశాడు. చిన్న, సన్న కారు రైతులు మొదలు పెద్ద రైతులు కూడా వారికి అవ సరమైన వస్తువులను శ్రీవెంకటేశ్వరా ఆటోమొబైల్స్‌లోనే కొనుగోలు చేయడం పరిపాటిగా మారింది. అందుబాటులో లేని వస్తువులను విజయవాడ నుంచి తెప్పించి రైతులు ఇబ్బందులు పడకుండా సేవలందించడం మరో విశేషం. ఇలా అన్నివర్గాల ప్రజలకు సుపరిచితుడైన గుర్రం పుల్లారావు స్థానికంగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. వెంకటాపురం మండలంలో ఆటోమొబైల్ దుకాణాన్ని 31 సంవత్సరాలుగా నిర్వహిస్తూ మండల వాసుల మన్ననలు పొందాడు.

సీపీఐ(ఎం)కు చేదోడు వాదోడుగా..

తన అన్న గుర్రం వెంకటేశ్వరరావు వ్యవసాయ నిమిత్తం ఇక్కడకు వచ్చి సీపీఐ(ఎం) విధానాలకు ఆకర్షితుడై కడవరకు ఎర్రజెండా వీడలేదు. ఇలా అన్న బాటలోనే గుర్రం పుల్లారావు సైతం మొదటి నుంచి సీపీఐ(ఎం) అంటే



మక్కువే. పార్టీ కోసం వ్యాపారం నడిపిస్తూనే ప్రజాశక్తి పేపర్ సైతం మండలంలో నడిపించాడు. ప్రస్తుతం అన్న ఆశయ సాధన కోసం పార్టీకి చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. మండలంలో జరిగే పార్టీ కార్యక్రమాలకు అండగా నిలుస్తూ పలువురి మన్ననలు పొందడం విశేషం.



లాస్య సాయికి కలెక్టర్ అభినందన

నవతెలంగాణ-సుబేదారి

ఒకే పేజీలో నూతన సంవత్సర క్యాలెండర్-2023ను రూపొందించిన తండ్రీ, కూతుర్లను ఆదివారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అభినందించారు. ఒక సంవత్సరం క్యాలెండర్ లో సాధారణంగా నెలకు ఒక పేజీ చొప్పున 12 పేజీలు ఉంటాయి. కొన్ని రకాల క్యాలెండర్లను రెండు వైపులా ముద్రించడం వలన ఆరు పేజీలు అవసరం అవుతాయి. అయితే నయీమ్‌నగర్ ప్రాంతానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కూరపాటి సత్యప్రకాష్‌రావు, అతని కూతురు లాస్యసాయిప్రకాష్ ఇద్దర కలిసి12 నెలలకు సంబంధించిన సమాచారాన్ని ఒకే పేజీలో పొందుపరిచారు. ఇందులో ఒకటి తెలుగులో మరొకటి ఆంగ్లంలో రూపొందించి పకతి వనరులు కాపాడేందుకు వాకివంతు పాత్ర పోషిస్తున్నారు. కాగా వారిని కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు కలిసి క్యాలెండర్ ఆవిష్కరించి అభినందించారు. కాగా సత్యప్రకాష్‌రావు పెద్దపల్లి జిల్లాలోని కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నారు. లాస్య సాయి ప్రకాష్ నయీమ్‌నగర్‌లోని తేజస్వి పాఠశాలలో ఐదవ తరగతి చదువుతోంది.



కాళేశ్వరం ఆలయానికి సందర్శకుల తాకిడి...

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం దేవాలయానికి ఆదివారం సందర్శకులు పోటెత్తారు. అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు గోదావరి నదిలో పుణ్యస్నానమాచరించారు.మహాదేవపూర్ శివాలయం, మందరగరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం, సూరారం శివాలయం, అంబటిపల్లి అమరేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ముక్కోటి ఏకాదశి ప్రత్యేక పూజలు

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయం, అనుబంధ రామాలయంలో నేడు(సోమవారం) ఉదయం 5:30గంటలకు ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారాప్రత్యేక దర్శనం జరుగుతుందని ఆలయ ఈవో మహేష్ తెలిపారు. దేవస్థానంకు విరాళం అందజేయడంతో పాటు ఆదాయపు పన్ను మినహాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు





న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించాలి

- వరంగల్ సీపీ ఏవీ రంగనాథ్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

సామన్య ప్రజలు పోలిస్‌స్టేషన్‌కు వెళ్తే సత్వరమే న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించాలని వరంగల్ పోలిస్ కమిషనర్ ఏవీ రంగ నాథ్ పోలిస్ అధికారులకు సూచించారు. ఆదివారం ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను వరంగల్ పోలిస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వ హించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇతర పోలిస్ అధికారులతో కలిసి కేక్ కట్ చేసి నూ తన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు గోపి, రాజీవ్‌గాంధీ హనుమంతు, పోలిస్ అధికారులు, ఇతర పోలిస్ సి బ్బందితోపాటు ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు, ఎన్జీ ఓలు, పాఠశాల చిన్నారులు, చైల్డ్‌లైన్, మల్లికాంబ మనోవికాస కేంద్రం చిన్నారులు, బహ్మకుమారి సమాజం సభ్యులు, మీడియా ప్రతినిధులు, పోలిస్ అధికారుల సంఘం సభ్యులు పోలిస్ కమిషనర్‌కు పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన స మావేశంలో ఏవీ రంగనాథ్ మాట్లాడారు. బాధ్యతతో కూడిన పోలీసింగ్‌ను ప్రజలకు అందించాలనే నిబంధనకు కట్టుబడి ఉందామన్నారు. రాబోయే రోజుల్లో సాధారణ ఎన్నికలు రానున్నాయని, వీటిని విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వరంగల్ నగరాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు సహకారమందించాలన్నా రు. ద్వితీయ శ్రేణి ఐటీ హబ్‌లు నగరానికి వచ్చేం దుకు కావాల్సిన కృషి చేయాలన్నారు. తద్వారా ఇక్కడి యువతకు ఉపాధి మార్గాలు మెరుగవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు అశోక్ కుమార్, వెంకటలక్ష్మీ సీతారాం, అదనపు డీసీపీలు వైభవ్ గైక్వాడ్, పుష్పారెడ్డి, సంజీవ్, సురేష్‌తోపాటు ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతనోత్సాహంతో పని చేయాలి

నూతన సంవత్సరం-2023కు స్వాగతమని, కొత్త ఆశలకు ఊపిరి పోస్తూ అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి గోపి సూచించారు. ఆదివారం ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీవత్సవ కోట, పరిపాలనాధికారి శ్రీకాంత్, వివిధ మండలాల తాసిల్దార్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఎంప్లాయిస్ యూనియన్, వివిధ శాఖలకు చెందిన అధికారులు కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.



ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- హాజరైన ఎస్పీ సురేందర్‌రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలిస్ కార్యాలయంలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను ఆదివారం జిల్లా పోలిస్ అధికారులు ఘనంగా నిర్వ హించారు. జిల్లా ఎస్పీ జె సురేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి జిల్లా ప్రజలకు, పోలిస్ అధికారులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు మరింత ఉత్సాహంతో కలసికట్టుగా పని చేయాలన్నారు. అదనపు ఎస్పీ వి శ్రీనివాసులు, భూపాలపల్లి డీఎస్పీ ఏ రాములు, కాటారం డీఎస్పీ జి రామ్మోహన్‌రెడ్డి, డీపీఓ ఏఓ అయుబ్ ఖాన్, సూపరింటెండెంట్, సోఫియా సుల్తానా, జిల్లా పరిధి సీఐలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, పోలిస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఘనంగా కూడా చైర్మన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ

కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. అలాగే నూతన సంవత్సరం సందర్భంగా ప్రభుత్వ చీఫ్‌విప్, పశ్చిమ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కిశోర్, నాగరాజు, శంకర్, రాజు, తదితరులు ఉన్నారు.

ఎన్నికలెప్పుడొచ్చినా ఎగిరేది కాంగ్రెస్ జెండాయే...

- టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి

రానున్న రోజుల్లో ఎప్పుడు అసెంబ్లీ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి రూరల్ కార్య కర్తల సమావేశం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంక రి రామచంద్రయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాటా డారు. రాష్ట్రంలో సమస్యలను పరిష్కరించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమ ర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో పేదలు బతకలేని పరిస్థితి నెలకొందన్నారు. రైతు వ్యతిరేక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్పాల్సిన తరుణం ఆసన్నమైందని అన్నారు. ఎనిమిదేండ్ల పాలనలో ప్రధాని మోదీ, సీఎం కేసీఆర్ దుర్మార్గమైన పాలన చేస్తున్నారని ఆరోపించారు. దేశానికి దశాదిశ నిర్దేశించగల బలమైన నాయకుడు రాహుల్ గాంధీయేనని అన్నారు. ఉపాధి హామీలో పేరు నమోదు చేసుకున్న భూమి లేని రైతు కూలీ లకు ఏడాదికి రూ.12 వేలు, రైతుల పంటకు గిట్టు బాటు ధర, ప్రతి గింజను కొంటామన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి, తెలంగాణ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. ఇందుకు వేలాది మంది ప్రాణత్యాగాలు చేశారని, బ్రిటిష్ వారిని తరిమి కొట్టి ప్రజలకు స్వేచ్ఛ వాయువులు అందిం చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబాల శ్రీనివాస్, రామినేని రవీందర్, బండి తిరుపతి, తోట రంజిత్, సురేష్, దుర్గేష్ లతో పాటు పలువురు సీనియర్ నాయకులు, గ్రామ కమిటీల అధ్యక్షులు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



ప్రశ్నించే గొంతుక 'నవతెలంగాణ దిన పత్రిక'

నవతెలంగాణ-భూపాలపల్లి

నిరంతరం ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుక నవతెలంగాణ అని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నవతెలంగాణ 2023 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... పత్రికలో ఉన్నది ఉన్నట్టుగా వార్తలు రాసే ఏకైక పత్రిక నవతెలంగాణ దినపత్రిక అని అన్నారు. ప్రతి నిత్యం ప్రజా సమస్యలు వెలికితీసే దినపత్రిక అని కొనియాడారు. నిజాన్ని నిర్భయంగా రాయడంలో నవతెలంగాణ ముందుంటుందని అన్నారు. కార్మిక, కర్షక, శ్రామిక, రైతుల,పేదల, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నవ తెలంగాణ పత్రిక నిరంతరం కషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలను వెలికితీస్తూ సమస్యల పరిష్కారంలో తన వంతు పాత్ర పోషిస్తున్న నవతెలంగాణ పత్రిక ప్రజల పత్రికని కొనియాడారు. గత ఏడాది మంచి చెడులను మరచి కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని . నవతెలంగాణ పత్రిక ప్రజల మన్ననలు పొందుతూ, మరింత అభివద్ధి చెందాలని ఆకాంక్షించారు. సందర్భంగా విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ రూరల్ అధ్యక్షుడు సుంకరి రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబాల శ్రీనివాస్, రామినేని రవీందర్, బండి తిరుపతి, తోట రంజిత్, సురేష్, దుర్గేష్ లతో పాటు , వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసిలు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



బ్రహ్మోత్సవాలు ప్రారంభం...

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని నైన్‌పాక గ్రామంలో నాపాక లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల జాతరను ఆదివారం ముక్కోటి ఏకాదశి సంధర్భంగా జెడ్పీటీసీ గొర్రె సాగర్ హాజరై పూజలు నిర్వహించి జాతరను ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయ జాతర చైర్మన్ బీరువాలు రామ్‌రెడ్డి అర్చకులు ప్రభాకర్ ఆచార్యులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం ఆలయంలో తూర్పు ద్వారా దర్శనం, కల్యాణ మహోత్సవ కార్యక్రమం, అన్న ప్రసాదములు, కోలాట ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. దీంతో జాతర ముగుస్తుందని తెలిపారు. సందర్శకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రభాకర చార్యులు, రమేష్, నిర్వాహకులు సంపత్ రెడ్డి, దుద్దుకూరి పుష్పనీల, రవీందర్, మహేందర్ దంపతులు, యూత్ అధ్యక్షుడు మాసు రమేష్, కట్కూరి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



డీఈఓను కలిసిన యూటీఎఫ్

నవతెలంగాణ -హనుమకొండ

నూతన సంవత్సరం-2023 పురస్కరించుకుని డీఈఓ అబ్దుల్ హైని టీఎస్ యూటీఎఫ్ హనుమకొండ జిల్లా నాయకులు ఆదివారం కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ నూతన సంవత్సరంలో విద్యారంగ అభివృద్ధికి మరింత కషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే సోమశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్ రవీందర్ రాజు, జిల్లా కార్యదర్శులు సిఎస్ఆర్ మల్లిక్ ,ఎండి స్టాలిన్ బేగ్, మెరుగు ప్రసన్న ,ఏ రాజా రామ్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-మహాదేవపూర్

మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐదుగురు లబ్దిదారులకు షాదీముబారక్, మంథని మండలానికి చెందిన 67, ముత్తారం మండలానికి చెందిన 35, కమాన్‌పూర్ మండలానికి చెందిన 13, రామగిరి మండలానికి చెందిన 23, పాలకుర్తి మండలానికి చెందిన 13 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఆదివారం మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు పంపిణీ చేశారు. అలాగే నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సంబంధించిన 42మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'తెలంగాణ బీసీ-ఏ ఉపకులాల్లో చేర్చొద్దు'

నవతెలంగాణ-పరకాల

ఆంధ్ర ప్రాంత బీసీ-ఏ 26 ఉపకులాలను తెలంగాణ ప్రాంత బీసీ-ఏ ఉపకులాల్లో చేర్చవద్దని బీసీ-ఏ ఉపకులాల పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ భయ్య సాంబయ్య కోరారు. ఆదివారం పట్టణంలోని స్థానిక అమరధామంలో నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుల రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమా వేశంలో సాంబయ్య మాట్లాడారు. తెలంగాణ బీసీ-ఏ ఉపకులాల్లోకి వారిని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున ఆలోచనలను విరమించుకోవా లన్నారు. ముదిరాజులను బీసీ-ఏలో చేర్చుకుంటే సమస్యలు తలెత్తుతాయ న్నారు. ప్రభుత్వ ఆలోచన విధానాన్ని మార్చుకోకుంటే ధర్నా రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సంఘం నాయకులు వెంకటేష్, రఘు వీర్, విజయకుమార్, సాంబయ్య, రాజేష్ ,తదితరులు పాల్గొన్నారు.





క్రీడాకారులకు స్పోర్ట్స్ టీ-షర్ట్స్ పంపిణీ

నవతెలంగాణ-గణపురం

బాల్ బ్యాట్మింటన్ క్రీడాకారులకు స్పోర్ట్స్ టీషర్ట్స్‌ను సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, ఉపసర్పంచ్ పోతర్ల అశోక్ యాదవ్, పబ్బ రవీందర్ గౌడ్ ఆదివారం పంపిణీ చేశారు. క్రీడాకారులు ఉత్సాహంగా క్రీడలు ఆడి గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. క్రీడాకారులను ఎప్పటికీ ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బోయిని సాంబయ్య ముదిరాజ్, టౌన్ ప్రెసిడెంట్ గుర్రం తిరుపతిగౌడ్, యంగ్‌స్టార్ యూత్ క్లబ్ క్రీడాకారులు మామిడిశెట్టి రవీందర్, మోటాపోతుల చందర్ గౌడ్, గుండబోయిన తిరుపతిగౌడ్, ఎంసాని రాజు జిట్టబోయిన సదయ్య, మామిండ్ల మల్లేష్, నేతల వెంకట్, ఒద్దుల అశోక్ రెడ్డి, కొలిపాక శంకర్ దూడపాక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



కొయ్యూర్ ఎస్ఐకి ఘనంగా సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు


మండలంలోని కొయ్యూర్ పోలిస్ స్టేషన్ నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన నరేశ్‌ను ఆదివారం కాంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ రాష్ట్ర కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మండల ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి కోశాధికారి చింతల కుమార్ యాదవ్, మండల అధ్యక్షుడు ముడుతనపల్లి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి శనిగల లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు బుర్ర సుధాకర్, కోశాధికారి ఉట్నూరి శ్రావణ్, కార్యదర్శి రాగం కుమార్, చొప్పరి రాజు,మల్కా కార్తిక్ పాల్గొన్నారు.



పేదలకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-కాజీపేట

రైల్వే కాంట్రాక్టర్ పోలాస సురేష్ బాబు ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని 15వసారి పేదలకు దుప్పట్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా కాజీపేట డీజిల్ లోకో షెడ్ డిఎంఈ సందీప్ కుమార్, ఆర్పిఎఫ్ సిఐ సంజీవరావు హాజరై పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సురేష్ బాబు ప్రతి సంవత్సరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరు పేదలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాజీపేట సీనియర్ నాయకులు నార్లగిరీ రమేష్, జిల్లా ఆర్టిపి నెంబర్ కాటపురం రాజు, కష్ణ, అయ్యాల ధనం, సుంచు కష్ణ, మహిమూద్, సర్వర్, అఫ్జల్, రవి, క్రిస్టఫర్ తదితరులు పాల్గొన్నారు.





అంబరాన్నంటిన 'నూతన' వేడుకలు



ఫార్మసిస్ట్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధి హనుమంతును జిల్లా ఫార్మసిస్టు అసోసియేషన్ సభ్యులు ఆదివారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హన్మకొండ డీఎంహెచ్ఓ సాంబశివరావు, ఫార్మసిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు కందకట్ల శరత్‌బాబు ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్-2023ను కలెక్టర్ ఆవిష్కరించారు. వైద్యఆరోగ్య శాఖ ప్రోగ్రామ్ ఆఫీసర్ మదన్ మోహన్, డాక్టర్ యాకూబ్ పాష, డాక్టర్ ఉమశ్రీరెడ్డి, డాక్టర్ వాణిశ్రీ, అసోసియేషన్ స్టేట్ సెక్రటరీ బత్తని సుదర్శన్‌గౌడ్, జిల్లా సూపర్‌వైజర్ పద్మజా దేవి, జిల్లా సెక్రటరీ వేణు, కోశాధికారి విజయలక్ష్మి, అజిత, శ్రీదేవి, జాన్సీ, వెంకన్న, రవీందర్, ఉమ, అన్వేష్, రాకేశ్, విజయ, తదితరులు పాల్గొన్నారు.



టీచర్స్ కాలనీ ఫేజ్ -1 క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

టీచర్స్ కాలనీ ఫేజ్ -1 సంక్షేమ కమిటీ అధ్యక్షులు వి వేంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 2023 క్యాలెండర్‌ను ఆదివారం స్థానికంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బి నరహరి, కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ , పి శ్రీనివాస్, ఆర్ కుమారస్వామి, ఈ సారంగ రావు, ఎం అజయ్, ఈ కిషన్ రావు, ఎస్ నరేందర్, రాజమౌళి, రాజప్రసాద్, రాజమౌళి, ప్రభాకర్ పాల్గొన్నారు.



దమ్ముంటే చర్చకు రండి : బీఆర్ఎస్

నవతెలంగాణ-దామెర

దమ్ముంటే దామెర మండల అభివృద్ధిపై చర్చకు రావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గండు రామకృష్ణ, ఎంపీపీ కాగితాల శంకర్ సవాల్ విసిరారు. ఆదివారం మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామ రైతులను అంబేద్కర్ విగ్రహం వద్దకు తీసుకొస్తామని, రైతుల భూములు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గుంజుకున్నట్లు నిరూపించాలన్నారు. ప్రజలు అవసరాల కోసం రోడ్డు వేస్తున్నారు తప్ప బినామీ క్రషర్ల కోసం కాదని అన్నారు. దామర మండలాన్ని ఏర్పాటు చేసింది చల్లా అని, అన్ని రంగాల్లో మండలంను ముందుకు తీసుకు వెళ్తున్నారని అన్నారు. వైస్ ఎంపీపీ జాకీర్ అలీ మాట్లాడుతూ ఎమ్మెల్యే చొరవతో సీఎంఆర్ఎఫ్ నిధుల నుండి రూ.50 లక్షలు కేటాయించి మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతికి ప్రాణదానం చేశారని, వారిపై తప్పుడు ప్రచారం చేస్తే ప్రజలే తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. దామేరుప్పుల శంకర్, ఎంపీటీసీ పోలం కపాకర్‌రెడ్డి, దళితబంధు మండల చైర్మన్ కీష్టమూర్తి, పున్నం సంపత్, మల్లయ్య, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాల

కాంగ్రెస్ పార్టీ చిట్యాల గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి, యోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షులుగా గుమ్మడి సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులుగా బుర్ర లక్ష్మణ్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా సరిగొమ్ముల సదయ్య, తాటికంటి రాజు కుమార్, ప్రధాన కార్యదర్శిగా అంకం సురేష్, సహయ కార్యదర్శులుగా చిలుముల రాజమౌళి, బైరం రామకృష్ణ, కోశాధికారిగా మొలుగురి కుమార్ ప్రచార కార్యదర్శిగా బుర్ర కృష్ణ, సంకెండ్ల రమేష్‌తోపాటు గౌరవ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గలుపు కోసం కృషి చేయాలని కోరారు. జిల్లా కమిటీ అధ్యక్షులు కొడారి సారయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య,మండల మహిళా అధ్యక్షురాలు మెరుగు లక్ష్మీ ఎంపీటీసీ దబ్బెట అనిల్, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్‌గౌడ్, దొడ్డి కిష్టయ్య,మండల యూత్ ఉపాధ్యక్షులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సామాజికవేత్త 'నాగ రమేష్' జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మంగపేట

శ్రీరామకృష్ణ సేవా ట్రస్టు వ్యవస్థాపకులు సామాజివేత్త బాడిశ నాగ రమేష్ జన్మదిన వేడుకలను అభిమానులు, రాజకీయ నాయకులు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. రమేష్ జన్మదినం నూతన సంవత్సరం రోజే కావడంతో రమేష్ ఇంటి నుండి మండలంలో బైక్ ర్యాలీ నిర్వహించి కేక్ కట్ చేశారు. మండల కేంద్రంలోని కస్తూరిబాయి వద్ధాశ్రమంలోని వృద్దులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. మంగపేట, చుంచుపల్లి, బ్రాహ్మణపల్లి ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్ అందజేశారు. నర్సాపురం బోరుకు చెందిన వృద్దురాళు పిచ్చమ్మకు వీల్ చైర్ అందించారు. రాజుపేట బస్టాండ్ సెంటర్‌లో పలువురు నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ నుండి రమేష్ ఇంటి వరకు ర్యాలీ తీశారు. అనంతరం రమేష్‌ను సన్మానించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీ నారాయణ, బీజేపీ నాయకులు తాటి కష్ణయ్య, బీజేపీ అధ్య క్షులు లొడే శ్రీనివాస్, నాయకులు యడ్లపెల్లి నర్సింహారావు, చిట్టిమల్ల సమ్మయ్య, తుమ్మల ముఖర్జీ, బెనర్జీ, కొమరం నర్స య్య కర్రీ శ్యాంబాబు, పోదేం కష్ణ ప్రసాద్, జబ్బు రవి, వంక నరేష్, చిట్యాల రాజశేఖర్, గంగేర్ల నాగరాజు, వెంకటేష్, రామ్మోహన్, విష్ణు, యూత్ సభ్యులు రమేష్, మహేష్, నాగరాజు అభిమానులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట 62వ డివిజన్ రహమత్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు సమత ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. హన్మకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు మొహమ్మద్ అంకూస్, మేకల ఉపేందర్,ఇప్ప శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, బొంత సారంగం, డివిజన్ అధ్యక్షులు పాలడుగుల ఆంజనేయులు, షేక్ అస్గర్, రమేష్ జంగా సులోచన, రజియా, పాల్గొన్నారు.



పరకాల : పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ ఆవరణంలో సీనియర్ రిపోర్టర్ బోజ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. సీనియర్ పాత్రికేయులు నరసింహారావులు, పురుషోత్తం ,దాసరి రమేష్, కరుణాకర్ ,సునేందర్, ఐలయ్య ,కుమార్, తదితరులు పాల్గొన్నారు . అలాగే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ కేక్ కట్ చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లతో ఏర్పాటుచేసిన వేడుకల కార్యక్రమంలో ఆమె పాలొన్నారు. వైస్ చైర్మన్ రేగురు జయపాల్ రెడ్డి .స్థానిక కౌన్సిలర్లు ఒంటేరు సారయ్య, మార్క రమాదేవి రఘుపతి గౌడ్ ,జ్యోతి అనిల్ ,పసుల లావణ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు . అలాగే పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మడికొండ శీను ,ఒకటో వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.



గోవిందరావుపేట : మండల వ్యాప్తంగా 2023 నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో సామాజికవేత్త పేద ప్రజలకు శక్తివంచన లేకుండా సహాయం చేస్తున్న బాడిషా నాగ రమేష్ జయంతి వేడుకలను రామకృష్ణ ట్రస్ట్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. పస్రాలో ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేశారు. అలాగే బీఎస్పీ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్కు వెళ్లి ఎస్సై కరుణాకర్ రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు.





మహదేవపూర్ : ఏఐసీసీ సెక్రెటరీ,మాజి మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నియోజకవర్గ ప్రజలలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మహాదేవపూర్ మండలం రాపెల్లికోట బెగ్లూర్ గ్రామాలలో యేసు ప్రేమించుచున్నాడు ప్రార్ధనా మందిరాల్లో పాస్టర్స్ జోసఫ్, ప్రకాష్, సురేష్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. రెండు గ్రామాల సంఘ పెద్దలు, స్థానిక విశ్వాసులు గ్రామస్తులు ప్రేయర్ టీం సభ్యులు పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమానికి సహకరించిన సర్పంచ్ లు ,వార్డు సభ్యులు, ప్రజలు, మండల అధికారులుప్రజా ప్రతినిధులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు సూరారం, రాపల్లి కోట ఎనకపెల్లి కష్ణరావుపేట, అంబటిపల్లి, పెద్దంపేట బెగులూరు ఎల్కేశ్వరం బొమ్మపూర్, బ్రాహ్మణపల్లి, తదితర గ్రామాలలో నూతన సంవత్సరవేడుకలు నిర్వహించుకున్నారు

కాటారం : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాడి మహేశ్వరి రమేష్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాడి మహేశ్వరి రమేష్ పాల్గొని మాట్లాడారు. మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, టీపీసీసీ మహిళా కార్యదర్శి ఆందోత్ సుగుణ, డిసిసి ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్నారెడ్డి, సర్పంచ్ రఘురాం నాయక్, జాడి రమేష్ తదితరులు పాల్గొన్నారు



మల్హర్‌రావు : పెద్దతూండ్లలో ఆదివారం కేక్ కట్ చేసి ఘనంగా నూతవ సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ప్రజలకు ఎంపిపి మల్హర్‌రావు శుభాకాంక్షలు బిఆర్ఎస్ మండల మాజీ ఉపాధ్యక్షుడు కందుగుల రగుపతి, కాంగ్రెస్ ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు మంత్రి రాజా సమ్మయ్య పాల్గొన్నారు.



కలెక్టర్‌కు శుభాకాంక్షలు

సుబేదారి : తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. తెలంగాణ గెజిటెడ్ అసోసియేషన్ సభ్యులు రాజీవ్ గాంధీ హనుమంతుకు మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, టీజీవో వరంగల్ జిల్లా అధ్యక్షులు దాసరి మురళీధర్ రెడ్డి,హనుమకొండ జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్,వరంగల్ జిల్లా కార్యదర్శి ఫణి కుమార్, కోశాధికారులు ఈగ వెంకటేశ్వర్లు ,సి. నాగ నారాయణ తదితర టీ జీ వోసభ్యులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు

ఆత్మకూర్ : ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ,నాయకులు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ని ఆదివారం హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి, రైతుబంధు అధ్యక్షులు రవీందర్,నీరుకుళ్ళ సర్పంచ్ అర్షం బలరాం, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు వరుణ్ గాంధీ, బీఆర్ఎస్ మండల నాయకులు వంగాల భగవాన్ రెడ్డి,మార్క రజినీకర్, కటక్షపూర్ సర్పంచి మచ్చిక యాదగిరి,బొల్లోజు కుమార్ స్వామి, నవీన్,గ్రామ అధ్యక్షులు పాపాని రవీందర్, బిక్షపతి, తదితరులు ఉన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఆత్మకూర్ : పరకాల నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు నియోజకవర్గ ఇన్‌చార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2023 సంవత్సరం జనవరి 26 నుండి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేపడుతున్న పాదయాత్ర విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వాల మోసాలను గడప గడపకు తెలియజేయాలని అన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పరకాలలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ప్రభుత్వం వచ్చాక ప్రజలకి అంత మంచే జరుగుతుందని అన్నారు. మండల నాయకులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని టీపీసీసీ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికలెప్పుడొచ్చినా ఎగిరేది కాంగ్రెస్ జెండాయేనని రానున్న ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీకి



ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకొస్తే ఉపాధి హామిలో పేరు నమోదు చేసుకున్న భూమి లేని రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు, రైతుల పంటకు గిట్టుబాటు ధర, ప్రతి గింజను కొంటామన్నారు. ఈ సమావేశంలో గ్రామ అధ్యక్షుడు క్యాతరాజు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు పోలినేని లింగారావు, మండ రవిందర్, తక్కళ్లపల్లి రాజు, దేవేందర్ రెడ్డి, నీరటి మహేందర్, నీల రాజు,రాము, రఫీ, ప్రసాద్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర పతిని కలువకపోవడం బాధాకరం

సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనం శోభన్

నవతెలంగాణ -తాడ్వాయి

రాష్ట్రపతికి కల్వకపోవడం బాధాకరమని సామాజిక న్యాయవేదిక ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనం శోభన్ అన్నారు. ఆదివారం మండలం కేంద్రంలోని ఊరట్టం గ్రామంలో సామాజిక న్యాయవేదిక ములుగు నియోజకవర్గ అధ్యక్షులు కోరిక సామల నాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పూనం శోభన్ హాజరై మాట్లాడారు. ఆదివాసీల ముద్దుబిడ్డ భారత రాష్ట్రపతి భారత దేశ ప్రథమ పౌరురాలు ఆదివాసీలు అధికంగా నివసిస్తున్న ములుగు, భద్రాచలం ప్రాంత దేవాలయాల దర్శనానికి వచ్చిన సందర్భంలో ఆది



వాసీ యువతను కలిసి ఇక్కడి సమస్యలను తెలుపకుండా చేయడం బాధాకరమని అన్నారు. భారత రాష్ట్రపతిగా రాజ్యాంగంపై సర్వహక్కులు కలిగిన తమ జాతి మహిళ ను, తమ జాతి పాలకులు కలిసి ఇక్కడి ఆదివాసీలకు సంక్రమించిన హక్కుల పై జరుగుతున్న వివక్షను తెలుపడం లో ఆదివాసీ నాయకులు ప్రశ్నించకపోవడం సరికాదన్నారు. దివాసీ సంఘాలను కలవకుండా నిర్బందించడం, నాయకులు కుట్రలని ఆరోపించారు. ఐటీడీఏలు గతంలో ఆదివాసీలకు దగ్గర ఉండి పని చేసేవని, ఇప్పుడు ఆ పరిస్థితి కానరావడం లేదని అన్నారు. 1/70 షెడ్యూల్ ఏరియా చట్టాలు కాగితాలకే పరిమితమయ్యాయన్నారు. పొడుభూముల చట్టం ప్రభుత్వాలకు చుట్టాలు గా మారాయన్నారు. అయినా రాష్ట్రపతికి తెలపకపోవడం బాధాకరమని అన్నారు. సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా కార్యదర్శి కోరే రవి యాదవ్, ఎం హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు పోలేపాక యకయ్య, గొంది లక్ష్మణ మూర్తి, నారాయణ బాబు, సదయ్య, రాంబాబు తదతరులు పాల్గొన్నారు.

బీఎన్ రెడ్డి శతజయంతి వార్షికోత్సవాలు

నవతెలంగాణ-దామెర

భీమ్ రెడ్డి నరసింహారెడ్డి శతజయంతి వార్షికో త్సవాలను జయప్రదం చేయాలని ఎంసిపిఐయూ జిల్లా సహాయ కార్యదర్శి నీల రవీందర్ పిలుపునిచ్చారు. దామెర మండల కేంద్రలో పార్టీ ఆఫీసు స్థలంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పరికరాల భూమయ్య జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం జనవరి 9న హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బీఎన్‌రెడ్డి శతజయంతి వార్షికోత్సవాల పోస్టర్లను జిల్లా నాయకులు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వ్యక్తి బీఎస్ రెడ్డి అన్నారు. వామపక్ష సామాజిక పార్టీల నాయకులతోపాటు మేధావులు కవులు రచయితలు కళాకారులు పాల్గొంటారని, సభను విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ రెడ్డి హంసారెడ్డి .సీనియర్ నాయకులు పరికరాల భూమయ్య, జిల్లా నాయకులు చీపురు ఓదయ్య, అక్బర్, లక్ష్మీ కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

'బైరి నరేష్‌పై పీడీ ఆక్ట్ నమోదు చేయాలి'

నవతెలంగాణ-వేలేరు



అయ్యప్పల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్, రెంజర్ల రాజేష్‌పై పీడీఆక్ట్ నమోదు చేయాలని అఖిల భారత అయ్యప్ప స్వామి ప్రచారసభ కమిటీ, వివిధ హిందూ సంఘాల నాయకులు కోరారు. ఆదివారం మండల కేంద్రం వేలేరులో ర్యాలీ చేపట్టారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. అఖిల భారత అయ్యప్ప సంఘం మండల అధ్యక్షులు బొల్లిబోయిన శ్రీనివాస్, బీజేఎం మండల అధ్యక్షులు కాట్రేవుల రాజు యాదవ్, అయ్యప్ప సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రగొల్ల శ్రీనివాస్, కమిటీ సభ్యులు అనిల్ కుమార్ స్వామి, రవి, వీరన్న, మహేష్, కిర్తి సురేష్, మాలోతు రాజు, పోలు తిరుపతి, యుగేంధర్, సురేష్ పాల్గొన్నారు.



నర్సింగ్‌లో విదేశీ ఉద్యోగ నియామకాలు

నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ టామ్ కామ్, తెలంగాణ ప్రభుత్వంలోని కార్మికశాఖ, ఉపాధి శిక్షణ,కర్మాగారాలశాఖ కింద రిజిస్టర్డ్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ, జపాన్ ప్రభుత్వ పథకం, స్పెసిఫైడ్ స్కిల్డ్ వర్కర్స్ కింద జపాన్‌లో పని చేసేందుకు అర్హత కలిగిన నర్సింగ్ సిబ్బందికి శిక్షణ, నియామకం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని జిల్లా ఉపాధి కల్పనాధికారి మల్లయ్య ప్రకటనలో తెలిపారు. జపాన్‌లో విదేశీ ఉద్యోగ నియామకాల కోసం టామ్ కామ్ డిసెంబర్ 15న స్క్రీనింగ్ పరీక్షను విజయవంతంగా నిర్వహించిందన్నారు. తెలంగాణ నుంచి ఎంపికైన 25 మంది నర్సింగ్ అభ్యర్థుల పైలట్ బ్యాచ్ శిక్షణ కార్యక్రమం డిసెంబర్ 27న ప్రారంభించారన్నారు. తదుపరి బ్యాచ్‌ల అభ్యర్థుల ఎంపిక కోసం టామ్ కామ్ ఈనెల 4 నుంచి వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాల క్యాంపస్, గవర్నమెంట్ కాలేజీ ఆఫ్ నర్సింగ్, మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ లో స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తుందని తెలిపారు. నమోదిత కళాశాలలు, సంస్థల నుంచి బీఎస్సీ నర్సింగ్ గ్రాడ్యుయేట్‌లు, జీఎన్ఎమ్ డిప్లొమా హెూల్డర్‌లు ఈ ప్రోగ్రాం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అనుభవం అవసరం లేదని వయస్సు 22 నుంచి 35 ఏండ్ల లోపు ఉండాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు స్క్రీనింగ్ పరీక్షకు హాజరు కావచ్చున్నారు. ఎంపిక చేయబడిన అభ్యర్థులకు జపనీస్ భాషపై రేషిడెన్షియల్ శిక్షణ, జపాన్‌లో పనిచేయడానికి అవసరమైన అదనపు వత్తిపరమైన నైపుణ్యాలు అందిస్తారని అన్నారు. విజయవంతమైన అభ్యర్థులు నెలకు రూ1.20లక్షల నుంచి రూ.1.50 లక్షలు సంపాదించవచ్చని అన్నారు. పరిమిత సీట్లు అందుబాటులో ఉన్నాయని, నమోదు చేసుకోవడానికి టామ్ కామ్ హెచ్ఆర్ మేనేజర్లను 9100 798 204, 9908830438లో సంప్రదించాలన్నారు. లేదంటే రెస్యూమ్‌ను hrm-tomcom-left@telangana.gov.inకు మెయిల్ చేయాలని ఉపాధి కల్పన అధికారి మల్లయ్య తెలిపారు.



వెండి విగ్రహాలు ప్రదానం

నవతెలంగాణ - ఐనవోలు

శ్రీ మల్లికార్జునస్వామి వారి ముఖ ద్వారానికి, దర్వాజకు సుమారు 40 కిలోల వెండితో దాతలు పర్ష సర్వేశ్వర్ రావు యాదవ్, కౌసల్య దంపతులు తయారు చేసిన కిరీటం, హస్తాలు, తొండంను దేవాలయ కార్య నిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్‌రావుకు, దేవాలయ ఉప ప్రధాన అర్చకునికి ఆదివారం అందజేశారు. దేవాలయ ఆవరణలోని ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని పునర్నిర్మాణం చేసేందుకు దాతలు సంసిద్ధం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దాత పర్శా సర్వేశ్వర్ రావు యాదవ్, కూతురు జి. వనజ యాదవ్, అల్లుడు పవన్ రాజ్ యాదవ్, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

అప్రకటిత కరెంట్ కోతలతో ఇబ్బందులు

మల్లారం ఎంపీటీసీ ప్రకాష్‌రావు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని మల్లారం,రావులపల్లి గ్రామాల్లో అప్రకటిత కరంట్ కోతలతో రైతులు ఆందోళన చెందుతూ తీవ్రమైన ఇబ్బందులకు గురివుతున్నారని మల్లారం ఎంపిటిసి ఆవిర్నేని ప్రకాష్ రావు ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో వారం రోజులుగా రబీ సీజన్ పనులు జోరందుకున్నాయని, రైతులు యాసంగి వరి నాట్లు వేస్తున్న నేపథ్యంలో అప్రకటిత కరెంట్ కోతలతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ సరాఫరా చేస్తామని ప్రగల్బాలు పలికిన ప్రభుత్వం కోతలు లేకుండా కనీసం 12 గంటలు కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. విద్యుత్‌శాఖ అధికారులు అప్రకటితంగా గంటల తరబడ కోతలు విధిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా కోతలు లేని కరెంట్ సరాఫరా చేయాలన్నారు. లేదంటే మల్లారం సబ్ స్టేషన్ ముందు రైతులతో కలిసి ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

నాగలింగేశ్వర ఆలయానికి నూనె వితరణ

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ నాగలింగేశ్వర స్వామి (రెడ్డి గుడి)కి దూప దీప నైవేద్యం కొరకు ఆదివారం ఆలయ నిర్వాహకుడు రావుల సురేష్‌కు నూనెను గొట్టె మమత మహిపాల్ అందించారు.

'బీఆర్ఎస్ పతనం మొదలైంది'

నవతెలంగాణ -పరకాల

రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు నూతన సంవత్సరంలో పతనం కాబోతుందని, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి ఇక మనుగడ కష్టమేనని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు మొలుగూరి బిక్షపతి అన్నారు. ఆదివారం మండల అధ్యక్షులు పుట్ట రవీందర్రావు ఆధ్వర్యంలో కామరెడ్డి పల్లె గ్రామ ఈఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మొలుగురు బిక్షపతి సమక్షంలో పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారిని పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువా కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. అనంతరం మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల పాలైందన్నారు. పేదల కొరకు ఉచిత సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఏ ఒక్కటి సకాలంలో పూర్తి చేయలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు. నియోజకవర్గంలో నిరసన సెగ మొదలైందని అన్నారు. సొంత కాంట్రాక్టుల ద్వారా అభివృద్ధి ధ్యేయంగా పాలన సాగించారన్నారు. కామరెడ్డి పల్లి గ్రామ 62వ బూత్ అధ్యక్షులు తండా కుమారస్వామి ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరారు. జిల్లా నాయకులు ఆర్పి జయంతి లాల్, పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, గురు ప్రసాద్ , మేఘనాథ్, నిరంజన్, రంజిత్, రాంబాబు, నారాయణ దాస్, తదితరులు పాల్గొన్నారు.

ఈఎంఆర్ఐలో ఉద్యోగ నియమాకాలు

నవతెలంగాణ-సుబేదారి

వరంగల్ ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థలో మొబైల్ మెటర్నరి క్లినిక్స్ డాక్టర్స్ ఉద్యోగాల కొరకు ఆసక్తిగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఆ సంస్థ వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ పి. శివకుమార్ తెలిపారు. సుబేదారి లోని కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అభ్యర్థులు వెటర్నరీ సైన్సు, అనిమల్ హస్బెండరీ లో బ్యాచిలర్ డిగ్రీ ఉండాలన్నారు. సంవత్సరం కాలం అనుభవం ఉండాలని, తెలంగాణలోని ఏ జిల్లాలోనైనా పని చేయగల ఆసక్తి కలిగి ఉండాలని అన్నారు. ఇతర సమాచారం కోసం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు 9133939533,7093197609లో సంప్రదించవచ్చని అన్నారు.

రెడ్డి సంఘం అధ్యక్షుడిగా దుంపల రాజిరెడ్డి

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామ రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దుంపల రాజిరెడ్డి, ఉపాధ్యక్షులుగా దుంపల రంజిత్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు గంగుల కష్టారెడ్డి, అబ్బు భాస్కర్ రెడ్డి, రాజు, నీల సంజీవరెడ్డి, రంగారెడ్డి, పాడి వీరారెడ్డి, దుంపల ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ, మహబూబాబాద్, వరంగల్
3
సోమవారం 2 జనవరి 2023



క్రీడలతో ఉద్యోగ అవకాశాలు

ఆర్బీఎస్ మండల కోఆర్డినేటర్ దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

యువత విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కంటాయపాలెం గ్రామంలో ఈడిఆర్ వారియర్స్ ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా కొనసాగుతున్న ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు ఆదివారంతో ముగిసాయి. పోటీల్లో విజేతలుగా మహబూబాబాద్ జట్టు ప్రథమ స్థానంలో నిలవగా, కంటాయపాలెం జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది.ముఖ్యఅతిథిగా పాల్గొన్న రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనడం అవసరమని, క్రీడల్లో గెలుపోటములు సహజమని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యం సాధ్యమన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పిస్తే జాతీయస్థాయిలో రాణిస్తారని పేర్కొన్నారు. అనేక మంది క్రీడాకారులకు ప్రోత్సాహం కరువై మరుగున పడుతున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఫైనల్ మ్యాచ్‌లో ప్రతిభ కనబరిచిన వేణుకు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోసంగి భాస్కర్, నాయకులు ఎర్ర సంపత్, వై.నవీన్, ఎర్రం రాజు, నిర్వాహకులు క్రాంతి, ఉనిల్, సోమన్న శ్రీకాంత్, క్రీడాకారులు, స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా రామయ్య వర్ధంతి వేడుకలు



నవతెలంగాణ-బయ్యారం

తుడుం రామయ్య 20వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, స్థూపం ఎదుట నివాళులు అర్పించారు. ఈ కార్యమాన్ని ఉద్దేశించి పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం ప్రజా ప్రతిఘటన మాఫియా ముఠా చేతిలో అతి దారుణంగా హత్యగావించబడ్డాడని, సమాజంలో జరుగుతున్న దళితుల పై వివక్ష, దాడులు, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడుతూనే, విద్యార్థి, యువకులను చైతన్య పరిచి దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేశారన్నారు. కులం, మతం, వైశమ్యాల సుడిగుండంలో దళితులు, ముస్లింలు పాలకులు కుట్రలు అర్థం చేసుకోలేక వారికి వారే దాడులు చేయించుకొంటున్నారనీ ఆయన విమర్శించారు. మతోన్మాదుల సమాజం ఐక్యతను దెబ్బతీసే ఎత్తుగడలకు వ్యతిరేకంగా ఉద్యమాలలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మదార్, రామగిరి బిక్షం, తుడుం వీరభద్రం, నేతకాని రాకేష్, తుడుం అనురాధ, జినక రేణుక, తిర్మలేష్, బండి ప్రభాకర్, కొదుమూరి వీరభద్రం, బుచ్చయ్య, మదూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ కవిత జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని బాలాజీపేటలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రామ్మూర్తి గౌడ్ ఆధ్వర్యంలో ఎంపీ మాలోతు కవిత పుట్టినరోజు వేడుకలు పార్టీ సభ్యులు ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తంగేళ్లపల్లి వీరభద్రం, మురళి, శ్రీను, ఏకాంబరం, గండు శ్రీను, నరేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



నవతెలంగాణ-పర్వతగిరి

నూతన సంవత్సరం సందర్భంగా మన వర్ధన్నపేట ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేష్‌కు ఆదివారం పర్వతగిరి మండల పార్టీ శ్రేణులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, వడ్లకొండ సర్పంచ్, ఆమడగాని రాజు యాదవ్, నాయకులు జితేందర్ రెడ్డి, రంగయ్య, దుర్గారావు, వల్లందాసు చిన్న రంగయ్య, వల్లందాసు కుమార్, చెడపాక సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చెరువు కొమ్ము తండాకు చెందిన బానోత్ భద్రుకు ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు కాగా ఆదివారం గ్రామ సర్పంచ్ ధారావత్ దేశి రాం నాయక్ చెక్కును అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకంలో కవర్ కానీ నిరుపేదలకు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి శస్త్రచికిత్సలకు వైద్య సహాయం అందించి బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకుంటుదన్నారు. ఆయనతో పాటు జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్,స్థానిక నాయకులు పాల్గొన్నారు.



గవర్నర్‌ను కలిసిన టీఆర్ఎస్ రాష్ట్ర నేతలు

నవతెలంగాణ-జఫర్‌గడ్



హైదరాబాద్ రాజ్ భవన్ ఆదివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర రాజన్‌ను జాతీయ రజక నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గవర్నరను కలిసిన వారిలో జాతీయ రజక నాయకులు నడిమింటి శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాజు రవి, రాష్ట్ర యూత్ అధ్యక్షులు లకడంపల్లి నర్సిములు, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.బస్వ రాజ్‌లు ఉన్నారు. ఎస్సీ రిజర్వేషన్ లేకపోవడం వల్ల ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఆర్థిక సామాజిక రాజకీయంగా ఎంతో నష్టపోతున్నామని ఎస్సీ రిజర్వేషన్ ఉన్న 18 రాష్ట్రాలలో అన్ని విధాలుగాఅభివృద్ధి చెందారని తెలిపారు.1984లో శ్రీమతి ఇందిరా గాంధీ గారు సర్కిలర్ నెం: 56/84 మినిస్ట్రీ ఆఫ్ హెూమ్ తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను అధ్యయనం చేసి మళ్ళీ అలాంటి ఆర్డినెన్స్‌ను జారీ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు. సేవా కులంగా నేటికి పనిచేస్తున్న రజకుల హీనదీన పరిస్థితులపై ఒక కమిషన్ వేసి అధ్యాయనం చేయాలని కేంద్రాన్ని కోరుతున్నామని అన్నారు. శుభ అశుభ కార్యాలకు దివిటీలు పట్టడం, మురికి బట్టలు శుభ్రంగా ఉతికి అందిస్తున్న మేము అనారోగ్యంతో చాలా మంది కుల వృత్తిదారులు బాధపడుతున్నారని, కులవృత్తి చేసే స్త్రీలకు ఉతికే చోటు రక్షణ లేదని, ఆధునిక కాలంలో కూడ మమ్మల్ని సమాజం అంటరాని వారిగానే చూస్తున్నారని, మాకు న్యాయబద్ధంగా రావలసిన ఎస్సీ రిజర్వేషన్ ను కల్పించే విధంగా కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక కోరారు. పై విషయాలపై గవర్నర్ గారు స్పందిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సిఫార్సు చేస్తామని అన్నారు.

అంబేద్కర్‌కు కృతజ్ఞత చాటుకున్న నూతన ప్రభుత్వ వైద్యులు

ఆర్డర్ కాపీని ఉంచి పూలమాలతో నివాళులు



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలో ఉద్యోగం రాగానే తమ ఉద్యోగానికి రిజర్వేషన్ కారణమని... ఆ రిజర్వేషన్‌కు మహనీయుడు అంబేద్కర్ మూలం అని... రిజర్వేషన్ ద్వారా రెగ్యులర్ ప్రభుత్వ డాక్టర్‌లుగా ఉద్యోగం పొంది ఆ ఆర్డర్ కాపీని అంబేద్కర్ ముందు ఉంచి ఆయనకు పూలమాలలు వేసి ఆదివారం ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన దయ వల్లనే మాకు ఉద్యోగాలు వచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఉపాధ్యాయ నేత మైస శ్రీనివాస్ కూతురు డాక్టర్ మైస ప్రియాంక, ప్రభుత్వ ఉపాధ్యాయులు బద్దెపూరి అంజయ్య కూతురు డాక్టర్ సంకీర్తన, బొడ్లాడకు చెందిన డాక్టర్ మధులకు రెగ్యులర్ పోస్ట్‌లు, భద్రాద్రి జిల్లా పినపాక, అశ్వారావుపేట, కొమరారం హాస్పిటల్‌లో పోస్టులలో జాయిన్ కావాల్సిఉంది.జాయిన్ అవ్వడానికి బయలుదేరే ముందు అంబేద్కర్ పూలమాల వేసి బయలుదేరారు. మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు మాలోతు కవిత, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, కేఎస్ఎన్ రెడ్డి, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు పెంచాలి

బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు తేజవత్ అభినాయక్

నవతెలంగాణ-మరిపెడ



బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు పెంచి, క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలని బహుజన్ సమాజ్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు తేజవత్ అభినాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ అసెంబ్లీ మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహం ముందు బిఎస్పీ మరిపెడ మండల యూనిట్ ఆధ్వర్యంలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు పెంచాలనే డిమాండ్‌తో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తేజవత్ అభినాయక్ పాల్గొని ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేశారు. అనంతరం బిఎస్పీ మరిపెడ మండల కన్వీనర్ జినక కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తేజవత్ అభినాయక్,ఐనాల పరశురాములు మాట్లాడుతూ రిజర్వేషన్ల పెంపు విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని ఆరోపించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు రిజర్వేషన్ల పెంపు గురించి పట్టించుకోకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆఘమేఘాల మీద అగ్రవర్ణాలకు ఏడబ్ల్యూఎస్ అమలు చేస్తున్న బీజేపీ ఎలాంటి కమిటీ వేయకుండా, లోక్ సభ ఆమోదం తెలిపిన బీజేపీ ఎన్నో ఏండ్లు గా బీసీల కులగనణ ఎందుకు చేయడం లేదో మోడీ సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. బీసీ క్రిమిలేయర్ ను ఎత్తివేయాలని, ఆర్టికల్ 14 ప్రకారం ఆర్థిక సమాన ప్రాతిపదికన ఈడబ్ల్యూఎస్ కోటాలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బిఆర్ఎస్ వచ్చే బడ్జెట్ సమావేశల్లో జనాభా దామాష ప్రకారం బహుజనులకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు అసెంబ్లీ, పార్లమెంట్‌లో చట్టం చేయాలని లేని యెడల బిఎస్పీ ఆధ్వర్యంలో నిరంతరం ఆందోళన చేస్తామన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో బీసీలు అధిక సంఖ్యలో వెనకబడి ఉండడాన్ని గమనించి వారికిప్రాధాన్యతనిచ్చి దేశాభివృద్ధికి ప్రముఖ పాత్ర ఇవ్వాలని జార్ఖండ్, తమిళనాడు రాష్ట్రంలో రిజర్వేషన్లు అమలు చేసిన విధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడ అమలుచేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ మండల నాయకులు గుగులోత్ భాసు, మాదారపు మల్లేష్, మాదే నాగరాజు, పోలేపాక ప్రవీణ్, బానోత్ నరేష్ నాయక్, భాషిపంగు తరుణ్, ఎం.నాగేష్ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నాయకులు అలువాల కృష్ణ, టి.సుధాకర్, గూడూరు వెంకన్న, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

4న మానుకోటకు రవాణా రంగ కార్మికుల యాత్ర సభ

పాల్గొననున్న రాష్ట్ర నేత సుంకరి వీరయ్య

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్



నవతెలంగాణ-మహబూబాబాద్

ఆటో, టాక్సీ, స్కూల్‌బస్, ట్రాక్టర్ తదితర రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోరుతూ జరిగే సంఘర్ష యాత్ర ఈనెల 4న మానుకోట జిల్లా కేంద్రంలో బస్టాండ్ వద్దకు చేరుకుంటుందని, అక్కడ సభ నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. ఆదివారం సిఐటియు ఆఫీసులో ప్రజా సంఘాల సంయుక్త సమావేశం ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కుంట ఉపేందర్ మాట్లాడుతూ బస్టాండ్ వద్ద నిర్వహించే సభకు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకరి వీరయ్య, ట్రాన్స్ పోర్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శ్రీకాంత్ పాల్గొంటారని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రజలను, సరుకులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చుటకు అనునిత్యం పాటు పడుతున్న రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టీసీని పరిరక్షించాలని, ఆర్టీసీ కార్మికుల ఉద్యమంపై ఆంక్షలు ఎత్తివేయాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు తదితర సమస్యల సాధనకై సిఐటియు ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర యాత్ర 4న జిల్లాకు వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా బస్టాండ్ వద్ద జరిగే సభలో ట్రాన్స్ పోర్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కురవి జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో చనిపోయిన వారికి పది లక్షల ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, పట్టణ కన్వీనర్ కుమ్మరి కుంట్ల నాగన్న, బాణోత్ సీతారాం నాయక్, అల్లి శ్రీనివాస్ రెడ్డి, చిపురు యాకయ్య, హేమ నాయక్, బాణోత్ వెంకన్న తోట శ్రీనివాస్, వాసం దుర్గారావు, గాడిపెల్లి శ్యాం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-జఫర్‌గడ్

వర్ధన్నపేట మండలంలోని రామారావు గ్రామానికి చెందిన కేదారి సత్యనారాయణ (జఫర్‌గడ్) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలల 1997-98 పదో తరగతి చదువుకున్నారు. కేదారి సత్యనారాయణ పక్షవాతానికి గురికాగా తోటి సహచర మిత్రులు కలిసి 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం రామారం గ్రామంలో అందజేశారు. మా యొక్క క్లాస్ మేట్స్ భవిష్యత్తులో ఎవరికి ఆపద వచ్చినఎల్లవేళలా చేదోడు వాదోడుగా ఉండి, భాగస్వాములై ఆపదలో ఉన్న వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.మదన్ మోహన్, మంచాల సంపత్, దిలీప్, భాస్కర్, కర్ణాకర్, రవి, రాజ్ కుమార్, రాజు, యాకయ్య, నగేష్, వెంకటేశ్వర్లు, సంపత్, తదితరులు పాల్గొన్నారు.





నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రంలోని వైశ్య సంఘం హాలులో నూతన సంవత్సర వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున వైశ్య సంఘం కు చేరుకునిమొదటగా వారి కులదైవమైన వాసవిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరికి నూతన సంవత్సరంలో మంచి జరుగాలని ప్రార్థించారు. అనంతరం పిల్లలు పెద్దలుఆటాపాటలతో సరదాగా గడుపుతూ సందడి చేశారు. అనంతరం కేక్ కట్ చేసి నూతన సంవత్సరంనకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు గందె సోమన్న, సంఘం నాయకులు గందె సీతారాములు, అంచూరి యుగేందర్, ఇమ్మడి అశోక్, బోనగిరి శ్రవణ్ కుమార్, దాంశెట్టి రామయ్య, పాలకుర్తి రాజన్న, దొడ్డ రమేష్, దాంశెట్టి సోమేశ్వర్, గందె మురళీ, హరిశంకర్, దొడ్డ రాజ్ కుమార్, మణి, శివ, అంచూరి కమల, ఇమ్మడి మాధవి, దాంశెట్టి శ్రావ్య, సమత, అనిత అనూష తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లిలో నూతన సంవత్సరం సందర్భంగా మల్లిఖార్జున పురుషుల పొదుపు సంఘం 2వార్షికోత్సవం క్యాలండర్‌ను ఆదివారం స్థానిక సర్పంచ్ పంజా మహేష్,ఎంపిటిసి సూర రమేష్‌లు ముఖ్య అతిథిలుగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సూర అశోక్,వార్డు సభ్యులు, ఆసంఘం కార్యవర్గ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వారికి 10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి

సీపీఎం నాయకులు డిమాండ్

నవతెలంగాణ-మహబూబాబాద్

కురవి జాతీయ రహదారిపై లారీ ఆటో ప్రమాదంలో చనిపోయిన ఆటో కార్మికులకు 10 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, మండల కార్యదర్శి మలేడి కోటయ్య డిమాండ్ చేశారు. చిన్నగూడూరు మండలానికి చెందిన మంగోరుగూడెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్, గ్రెనేట్ లారీ ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రులకు కార్పొరేట్ ఆసుపత్రిలో ప్రభుత్వ ఖర్చులతో చికిత్స చేయించాలని కోరారు. గ్రెనేట్ లారీ రాయి కింద పడడం వల్ల జరిగిన ప్రమాదం పట్ల ప్రభుత్వం కూడా విచారణ జరిపి గ్రానైట్ యాజమాన్యాల నిర్లక్ష్య వైఖరి పట్ల తగిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం స్పందించాలని వారు కోరారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



నవతెలంగాణ-జఫర్‌గడ్

స్టేషన్ ఘన్‌పూర్ లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు, సినీ నటుడు డాక్టర్ సామల ఉపేందర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్లేట్లను బహుకరించారు. చిన్నప్పుడు తాను చదువుకున్న జఫర్‌గడ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, స్టేషన్ ఘన్‌పూర్ లయన్స్ క్లబ్ శాఖ బృందం సమక్షంలో ఆదివారం తన పుట్టినరోజు వేడుకలను ఉపేందర్ జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నప్పుడు తాను చదువుకున్న పాఠశాలలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం తన అదృష్టమని పేర్కొంటూ 40 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేసేందుకు ప్లేట్లను, రాగి జావ తాగేందుకు కప్పులను పంపిణీ చేశారు. అనంతరం లయన్స్ క్లబ్ వారు కంటి పరిరక్షణ గురించి, నేత్రదానం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం.సురేష్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ కరుణాకర్ రెడ్డి, జోనల్ చైర్మన్ శ్రీనివాస్, కార్యదర్శి ఏ.మధుసూదన్, ఎన్వీ చిద్విలాస్, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

సీపీకి శుభాకాంక్షలు తెలిపిన సీఐ, ఎస్ఐలు





నవతెలంగాణ-పాలకుర్తి

2023 నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని పాలకుర్తి సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్, ఎస్సై తాళ్ల శ్రీకాంత్‌లు ఆదివారం వరంగల్ సిపి ఏవి రంగనాథ్‌ను కలిసి పుష్పగుచ్చం అందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022కు వీడ్కోలు పలుకుతూ 2023కు స్వాగతం పలుకుతూ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వేడుకలను జరుపుకొని పోలీసులకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలిపారు. 2023లో అంతా మంచి జరగాలని, పోలీసులకు సహకరించాలని కోరారు.

ఎమ్మెల్యే రాజయ్యకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు



నవతెలంగాణ-లింగాలఘనపురం

హన్మకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు న్యూ ఇయర్-2023 సంధర్భంగా మండలంలోని నవాబుపేట గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు తెలంగాణ తొలి మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్.తాటికొండ రాజయ్యని ఆదివారం మార్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి ఎమ్మెల్యేకి నూతన సంవత్సరం-2023 శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేని కలిసి వారిలో నవాబుపేట గ్రామ సర్పంచ్ బూడిది జయ రాజేశ్వర్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ దేవస్థాన ధర్మకర్తలు రాజు, ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.

మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తాం

చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగ సురేందర్ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు


తొర్రూరు మున్సిపల్ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య అన్నారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డితో కలిసి కేక్ కట్ చేసి పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి దిశలో తీసుకువెళ్తామన్నారు. తొర్రూరు పట్టణాన్ని మరింత అభివృద్ధఇ చేసేందుకు మంత్రి ఎర్రబెల్లి సుముఖంగా ఉన్నారన్నారు. ఈ కొత్త సంవత్సరం ప్రజల్లో వెలుగులు నింపాలని, అందరూ సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎనమనేని శ్రీనివాసరావు, వార్డ్ కౌన్సిలర్లు భూసాని రాము, తునమ్ రోజా, సంగీతా రవి, యమునా జంపా, గజానంద్, అలివేలు, దొంగరి రేవతి శంకర్, గూగులోత్ శంకర్, కొలుపుల శంకర్, బిజ్జల మాధవి అనిల్, కో ఆప్షన్ సభ్యులు గుండాల ఏకాంత నరసయ్య, మహమ్మద్ జలీల్, జలకం శ్రీనివాస్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఛాంబర్ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీని ఆదివారం చాంబర్ కార్యాలయంలో అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఛాంబర్ మాజీ అధ్యక్షుడు కటకం పెంటయ్య, మాజీ ఉపాధ్యక్షుడు దుగ్యాల గోపాలరావు, మాజి గౌరవ ప్రధాన కార్యదర్శి గోరంటాల యాదగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంది రవీందర్ రెడ్డి, అధ్యక్ష, కార్యదర్శులు చంద్రమౌళి, వేద ప్రకాష్, ప్రతినిధులు శ్రీనివాస్, సంపత్, హరినాథ్, రాజేశ్వర్ రావు, సుమన్, శ్రీనివాస్, సత్యనారాయణ, యుగంధర్, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





కల్వరికపా మందిరంలో ప్రత్యేక ప్రార్ధనలు



నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని చర్లపల్లి గ్రామంలోని కల్వరి కపా మం దిరంలో ఆదివారం నిర్వహించిన ప్రార్ధనలో కాంగ్రెస్ ఇల్లందు నియోజకవర్గ నాయకులు చీమల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు తాడెం సామ్రాట్, జగత్ రావుపేట ఎంపీటీసీ, మండల ప్రచార కార్యదర్శి మోహన్ జీ, నిరంజన్, మహేష్, రఘు, నవిన్, రాజేష్, బాలు, కాయం రమేష్, గొగ్గిల పాపారావు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని పోచన్నపేట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల 2002-2003 పూర్వ విద్యార్థుల 10 వ తరగతి బ్యాచ్ అధ్వర్యం లో జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు నూతన సంవత్సరం క్యాలెండర్ ను పాఠశాల హెచ్ ఎం.మూర్తి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్తీక్ శర్మ కేమిడి కనకరాజు, శివకుమార్, వెంకటేష్, పర్శరాములు, నర్సింహులు, షఫీ, ప్రశాంత్, రాజారెడ్డి జయపాల్ రెడ్డి,జూల అనిల్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప రూపొందించిన కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలతో కూడిన క్యాలెండర్‌ను ఈరోజు బచ్చన్నపేట మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి అధ్యక్షతన మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంలో మండల అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలతో కూడిన క్యాలెండర్‌ను మండలంలోని 26 గ్రామాలలో ప్రతి బూత్ ప్రతి గడపకు చేరవేయాలని కార్యకర్తలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రమౌళి,జూకంటి గణేష్, నరేందర్ రెడ్డి, పోతుల వెంకటేష్, జలెందర్,రాంబాబు కిషన్,ప్రవీణ్ కుమార్, రామచంద్రం రాజు పాల్గొన్నారు.

ఉద్యానవన శాఖ కంట్రోల్ రూమ్ ప్రారంభం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతుల సౌకర్యం కోసం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్టు జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి కేఆర్ లత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డ్రిప్పు పరికరాలకు సంబంధించిన రాయితీ, మొక్కల రాయితీ గురించి ఇతర సమస్యలపై సంప్రదించవచ్చు అని ఆమె సూచించారు. జిల్లాలో ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యాన్ని ఆయిల్ సాగు విషయంలో చేరుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. జనగామ, బచ్చన్నపేట, నర్మెట్ట, తరిగొప్పుల మండలాల రైతులు జే రవికాంత్, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, లింగాల ఘనపూర్ సంబంధించిన రైతులు, ఘనపూర్, చిలుకూరు జాఫర్ ఘడ్ సంబంధించిన రైతులు సుస్మిత అనే అధికారులను సంప్రదించాలని ఆమె సూచించారు.

ఉల్లాసానికి ఉత్సాహానికి క్రీడలు దోహదం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

క్రీడలు ఆరోగ్యానికి, ఉల్లాసానికి, ఉత్సాహానికి దోహదపడతాయని వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ గొడిశాల రవీందర్ అన్నారు. మండలంలోని నమిలిగొండ గ్రామంలో కడియం ఫౌండేషన్ సహకారంతో కడియం యువసేన అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్‌లో భాగంగా ఆదివారం మండల ప్రెస్ మిత్రులు, కడియం యువసేన జట్ల మధ్య జరిగిన క్రికెట్ పోటీలకు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ వత్తిలో ఉన్న క్రీడలతో మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవచ్చని తెలిపారు. ఈ క్రీడల నిర్వహణతోక్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి కడియం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్ జరపడం అభినందనీయమన్నారు.ఈకార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రాజేష్ నాయక్, పల్లె రవీందర్, సోమయ్య, చాట్ల కుమారస్వామి, యువసేన నాయకులు ఎల్మకంటి నాగరాజు, హఫీజ్, అశోక్ పాల్గొన్నారు.

మన పాలకుర్తి... మన అభివృద్ధి...



నవతెలంగాణ-దేవరుప్పుల

యాదాద్రి సన్నిధిలో 8 ఏళ్ల అభివృద్ధి మన పాలకుర్తి పోస్టర్, డాక్యు మెంటరీని విడుదల చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదివారం విడుదల చేశారు. మంత్రి దయాకర్‌రావుతో నియోజకవర్గ నాయకులు సుందర్ రాంరెడ్డి,బస్వ మల్లేష్,దేవరుప్పుల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ మండల నాయకులు బొందుగుల సోమయ్య నూతన సంవత్సరం సందర్భంగా యాదాద్రి లక్ష్మి నరసింహస్వామి దర్శనం చేసుకున్నారు.అనంతరం సుందర్ రాంరెడ్డి రూపొందించిన డ్యాకుమేంటరిని మండలాల వారీగా స్టాటిస్టిక్స్ తో కూడిన అభివద్ధిని సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు.

వ్యాకాస రాష్ట్ర కార్యదర్శిగా ఏదునూరి వెంకట్రాజం



నవతెలంగాణ-జనగామ

ఖమ్మం పట్టణంలో డిసెంబర్ 29, 30, 31 తేదీలలో జరిగినతెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘంరాష్ట్ర మూడో మహాసభల్లో జనగామ జిల్లాకు చెందిన వెంకటరాజం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వెంకట్ రాజం మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదలుగా ఉన్న కోటి మంది వ్యవసాయ కూలీల సమస్యలపై మహాసభ జరిగిన మూడు రోజుల పాటు లోతైన చర్చ చేసిందని తెలిపారు. సిపిఎం వరంగల్ రూరల్ డివిజన్ కార్యదర్శిగా, వర్ధన్నపేట డివిజన్ సిపిఎం కార్యదర్శిగా సుమారు ఏడు సంవత్సరాల పాటు 2012 వరకు పనిచేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తూనే జిల్లాల విభజన అనంతరం జనగామ జిల్లా కార్యదర్శిగా ప్రస్తుతం పని చేస్తున్నారు. ఈయనతో పాటు జనగామ జిల్లా నుండి రాష్ట్ర కమిటీ సభ్యులుగా సింగారపు రమేష్, వెన్నపూస కుమార్‌లు జిల్లా నుంచి ఎన్నికయ్యారు.

కే 2222 విత్తనాలతో అధిక దిగుబడి



నవతెలంగాణ-దోర్నకల్

మేఘన సీడ్స్ వారి కే 2222 మిరప విత్తనాలతో రైతులకు తక్కువ పెట్టుబడితో రైతులు అధిక దిగుబడి పొందవచ్చని ఎండి హరినాథ్ బాబు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని హున్య తండా గ్రామ పరిధిలోని రాము తండా లో బానోత్ పద్మి తన ఏకరం మిర్చి తోటలో మేఘన కంపెనీ వారి కే 2222 మిర్చి విత్తనం పై ఫీల్డ్ పెట్టగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని రైతులతో మాట్లాడుతూ మేఘన వారి కే 2222 హైబ్రిడ్ విత్తనాల వల్ల రైతులు అనేక లాభాలు పొందవచ్చని రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొందవచ్చని వాతావరణాన్ని అనుగుణంగా చీడపీడలను తట్టుకునే శక్తి ఈ విత్తనానికి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ చందు,డీలర్లు బనోత్ బుచ్చ నాయక్,బాపుసింగ్ మరియు 450 మంది రైతులు తోటను సందర్శించారు.

సంక్షేమాభివృద్ధికి నాంది ఎనిమిదేండ్ల పాలన

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

ఎనిమిదేండ్ల సీఎం కేసీఆర్ పాలన సంక్షేమాభివృద్ధికి నాంది పలికిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల్లో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ విద్యా సంస్థలు, వ్యాపార వాణిజ్య సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో చేరుకొని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి పుష్పగుచ్ఛం, పూల కుండిలు, పలు రకాల జ్ఞాపికలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కేక్‌కట్ చేసి స్వీట్‌లను పంపకం చేసి ఆనందాలను పంచుకున్నారు.'నవతెలంగాణ'-2023 క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన శుభాకాంక్షలు తెలిజేసి మాట్లాడారు. కొత్త సంవత్సరం అందరికి మంచిని చేకూర్చాలని ఆకాంక్షించారు. ఎనిమిదేండ్ల టీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అన్ని రంగాల్లో పురోభివృద్ధి చెందిందన్నారు. ప్రతి ఇంటా సంక్షేమ ఫలాలను రాజకీయాలకు అతీతంగా అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్రాన్ని అస్థిర పర్చేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను ప్రజల మద్దతుతో తిప్పికొట్టామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్, ఉపాధ్యక్షులు పీ.యాదగిరి, ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, కౌన్సిలర్‌లు దార్ల రమాదేవి, వేల్పు గొండ పద్మరాజు పాల్గొన్నారు. నల్లబెల్లి ఎంపీపీ ఊడ్గుల సునిత ప్రవీణ్, వైఎస్ ఎంపీపీ గందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా, సర్పంచ్ నానబోయిన రాజారామ్, బీఆర్ఎస్ మండల నాయకులు సట్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్, దాసరి నాగేశ్వరావు, క్లస్టర్ ఇన్‌చార్జి మోహన్‌రావు, పాల్గొనగా నర్సంపేట ఎంపీపీ మోతె కలమ్మ పద్మనాభరెడ్డి, జెడ్పీటీసీ కోమండ్ల జయ గోపాల్ రెడ్డి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొడారి రవి, గురిజాల ఎంపీటీసీ బండారి శ్రీలత, నాయకులు మోటూరి రవి, అల్లి రవి, ఖానాపురం మండలానికి చెందిన బండమీది మామిడి తండ సర్పంచ్ బోడ లక్ష్మీ బాలరాజు, మాజీ జెడ్పీటీసీ గుగులోతు బాలు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండీ.రఫీ, ఉప్పరపెల్లి ఎంపీటీసీ జితేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

మంత్రి పాలనలో రాయపర్తికి మహర్దశ

సస్యశ్యామలంగా మారిన పల్లెలు

పూర్తి స్థాయిలో అంతర్గతరోడ్లు, బీటీ రోడ్లు

మండల ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి



నవతెలంగాణ-రాయపర్తి

పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలనలో మండలానికి మహర్దశ వచ్చిందని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. తదుపరి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి మంజూరు చేసిన ప్రత్యేక నిధులతో మండల వ్యాప్తంగా గ్రామాల్లోని అంతర్గత రోడ్లు, గ్రామాలను కలిపే బీటీ రోడ్లు, వెటల్ రోడ్లు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా మండలంలో అత్యధికంగా ఉపాధి హామీ పనులు జరిగినట్లు తెలిపారు. గ్రామాల్లోని చెరువులు నిండుకుండల్ల ఉన్నాయని సాగునీరు పుష్కలంగా ఉందని చెప్పారు. కొత్త సంవత్సరంలో మరిన్ని అభివృద్ధిపనులు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ పంపిణీ చేశారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, జిల్లా పార్టీ నాయకులు వనజ రాణి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, మండల పార్టీ సహాయ కార్యదర్శి ఘౌడిశెట్టి రామ రావు, రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఐత రాంచందర్, మండల నాయకులు మచ్చ సత్యం,ముద్రబోయిన సుధాకర్, చందు రామ్, ఎండీ అక్బర్, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, ఉపేందర్, ఐత రవి పాల్గొన్నారు.



భద్రకాళి ఆలయంలో సందడి

నవతెలంగాణ-మట్టేవాడ

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భముగా భక్తులు ఉదయం నుండే అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. ఉదయం నుండి సాయంకాలం వరకు భక్తులు దర్శనం చేసుకున్నారు. ఆదివారం అమ్మవారిని దర్శించుకోవడానికి తెలంగాణా ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ ఎంఎల్‌ఏ దాస్యం వినయభాస్కర్-రేవతి దంపతులు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, పుట్టినరోజు జరుపుకున్న కుడా చైర్మన్ సంగంరెడ్డి యాదవ్, అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. పూజానంతరం ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు అమ్మవారి శేషవస్త్రములను బహూకరించారు. ప్రముఖులకు ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఏ.సి.పి కలకోట గిరికుమార్, మట్వాడ సి.ఐ రమేష్, ఎస్.ఐ మహేందర్, టిఆర్ఎస్ నాయకులు పరుశరాములు, నాగరాజు, కిషోర్, అనిల్, రాజు తదితరులున్నారు.

రాజకీయాలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్



నవతెలంగాణ-నర్సంపేట

రాజకీయాలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తూ ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధన్యనిస్తుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో 68 మంది లబ్దిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరు అయిన రూ.36లక్షల విలుజేయనున్న చెక్కులను అందజేశారు. నర్సంపేట మండలంలోని గుర్రాలగండి రాజపల్లె గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త తుత్తురు బస్వరాజం ఇటి వల ప్రమాదవశాత్తు మరణించగా అతని కుటుంబానికి పార్టీ కల్పించిన బీమా రూ.2లక్షల చెక్కును అందజేశారు.

వ్యకాసా సంఘం ఉపాధ్యక్షులుగా భూక్య సమ్మయ్య



నవతెలంగాణ-నర్సంపేట

తెలంగాణ వ్యసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులుగా భూక్య సమ్మయ్య ఎన్నికైయ్యారు. డిసెంబర్ 29.30,31 తేదిలలో ఖమ్మంలో నిర్వహించిన వ్యకాస రాష్ట్ర మహాసభల్లో ఈ మేరకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో వ్యకాస జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్యను మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకుంది. వ్యవసా కార్మికుల సమస్యలపై సాగించిన పోరాటాలలో సమ్మయ్య క్రీయాశీలక నాయకత్వం పోషించారు. కాగా సమ్మయ్య ఎన్నిక పట్ల పలువురు హర్షం వెలుబుచ్చారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-పెద్దవంగర

పాత సంవత్సరానికి వీడ్కోలు, నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మండల వ్యాప్తంగా వేడుకలను ఉల్లాసంగా నిర్వహించుకున్నారు. శనివారం సాయంత్రం ప్రారంభమైన వేడుకల సందడి అర్ధ రాత్రి వరకు కొనసాగింది. యువత గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో డీజే డ్యాన్సులు, కేరింతలతో సందడి చేశారు. మండలంలో కొనుగోలుదారులతో మద్యం, మాంసం, కేక్, స్వీట్స్ విక్రయ దుకాణాలు కిక్కిరిశాయి. ఎస్సై ఎస్కే రియాజ్ పాషా ఆధ్వర్యంలో రాత్రంతా పోలీసులు బందోబస్తు నిర్వహించి, డ్రంకెన్‌డ్రైవ్ కేసులు నమోదు చేశారు. మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ వైస్ ఎంపీపీ బొమ్మెరబోయిన కల్పన రాజు యాదవ్, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి బానోత్ సోమన్న నాయక్ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కొత్త ఏడాది ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అభిలాషించారు. నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని, పాలకుర్తి సోమేశ్వరుడి ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.



గ్రామ పంచాయతీలో దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-గార్ల

మేజర్ గ్రామ పంచాయతీలో పారిశుధ్య పనులు చేస్తున్న పంచాయతీ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయం అని సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఎస్సై బానోత్ వెంకన్నలు అన్నారు. స్థానిక మేజర్ గ్రామ పంచాయతీలో పని చేస్తున్న పంచాయతీ కార్మికులకు జస్ట్ పర్ లివ్ సోసైటి స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో నిర్వహకులు గండి సీతారాములు దంపతుల సహకారంతో ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సీనియర్ కార్మికుల నుశాలువా లు కప్పి అభినందించారు. అనంతరం వారికి అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సోసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్,ఉప సర్పంచ్ కె.మహేశ్వరావు, వైస్ చైర్మన్ జి.లక్ష్మణ్ నాయక్,వివిధ రాజకీయ పార్టీల నాయకులు కె.శ్రీనివాస్, పి.రాధాకష్ణ తదితరులు ఉన్నారు.

ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-గార్ల

అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకుని మరణించిన రైతు సత్యనారాయణ కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయలు ఎక్స్ గ్రే షియా చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండలంలోని నగరం గ్రామానికి చెందిన సిద్ధ బోయిన సత్యనారాయణ ఇటివల అప్పుల బాధతో ఆత్మ హత్య చేసుకుని మరణించగా రైతు కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మరణించిన రైతు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నుండి అందించే ఇన్సూరెన్స్ అందే విధంగా కృషి చేసి, అండగా ఉంటామని భరోసా కల్పించి ఆర్థిక సహాయం అందించారు.పరామర్శించిన వారిలో గార్ల, ఇల్లందు మండలాల అధ్యక్షులు ధనియాకుల రామారావు, పులి సైదులు,నాయకులు సామ్రాట్ ఉన్నారు.

ఘనంగా 2023 సంవత్సరానికి స్వాగతం

నవతెలంగాణ-పాలకుర్తి

2022కు వీడ్కోలు పలుకుతూ వారం రాత్రి 12 గంటలకు 2023 నూతన సంవత్సరానికి యువకులు, ప్రజలు బాణాసంచా కాల్చి ఘనంగా స్వాగతం పలికారు. 2023 సంవత్సరానికి స్వాగతం పలికేందుకు చిన్నారులు, మహిళలు ఇళ్ళ ముందు రంగులతో ముగ్గులు వేసి అలంకరించారు. వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పాలకుర్తి సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్, ఎస్సై తాళ్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

ఎమ్మెల్యే రెడ్యాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవతెలంగాణ-చిన్నగూడూరు

డోర్నకల్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ముఖ్య శ్రేణులు ఆదివారం మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ నివాసంలో పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే నియోజకవర్గంలోని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, ఎంపీపీ వల్లూరి పద్మా వెంకటరెడ్డి, జెడ్పీటీసీ మూల సునీత మురళి రెడ్డి, మరిపెడ ఎంపీపీ అరుణ రవీందర్, జెడ్పీటీసీ శారద రాంబాబు, మహేందర్ రెడ్డి, అచ్యుతరావు, నియోజకవర్గంలోని ఇతర మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు ఎంపిటిసిలు, ముఖ్య శ్రేణులు పాల్గొన్నారు.

పాదయాత్రకు సంతకాల సేకరణ

నవతెలంగాణ-నర్సంపేట

దళిత శక్తి ప్రొగ్రామ్ అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ చేపడుతున్న 10 వేల కిలోమీటర్‌ల పాదయాత్రకు సంఘీభావంగా సంతకాల సేకరణ చేపట్టారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో డీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ సంతకాలను చేపట్టారు. ఈ సందర్భంగా డీఎస్పీ మండలాధ్యక్షులు సంగాల శివకృష్ణ, మాదాసి శ్రీనివాస్, బోడ మొగిళి, మాదాసి కొమురయ్య, అలువాల శ్రీనివాస్, బోడ ప్రవీణ్ బరిగెల మోహన్, గణిపాక బాబు, పుట్ట కన్ని తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్ విజయవంతం చేయాలి



నవతెలంగాణ-వర్ధన్నపేట

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ సోషల్ స్టడీస్ ఫారం సంయుక్త ఆధ్వర్యంలో జనవరి - 07 వ తారీఖున వరంగల్ జిల్లా సాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు పో) గ్రాం కన్వీనర్స్ తాటిపాముల రమేష్, ఆడెపు రవీందర్ లు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలోని ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు తెలియజేశారు. పరీక్ష సమయం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఉంటుందన్నారు. పరీక్ష 100 మార్కులకు గాను మల్టిపుల్ చాయిస్ విధానంలో ఉంటుంది. ప్రతీ ఉన్నత పాఠశాల నుండి మీడియం వారీగా ఒక్కొక్కరు లేదా ఒకే మీడియం ఉన్న చోట నుండి ఇద్దరు విద్యార్థులు పాల్గొంటారు. ఈ టాలెంట్ టెస్ట్ విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రథమ బహుమతి రూ. 1116/- రూపాయలు, ద్వితీయకు రూ.516/-, తతీయకు రూ.316/- నగదుతో పాటు షీల్డులు, మెంట్ సర్టిఫికెట్లు మీడియం వారిగా అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమ నిర్వహణ" ప్లాటినమ్ జూబ్లీ హైస్కూల్ వరంగల్ నందు జరుగనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి డి. వాసంతి హాజరై బహుమతి ప్రధానోత్సవం చేస్తారన్నారు. అదేవిధంగా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సారయ్య, పరీక్షల విభాగం ఆఫీసర్ కష్ణ మూర్తి ఌగ్గర మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ పాల్గొంటారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలనీ, అన్నీ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, ప్రయివేటు, పాఠశాల కరస్పాండెంట్లను, ఉపాధ్యయులను కోరారు.



టీఎన్జీవోస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మట్టేవాడ

టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపిచేతుల మీదుగా ఆదివారం ఘనంగా జరిగాయి. నూతన సంవత్సర సందర్భంగా కేక్ కటింగ్ చేసి ఉద్యోగులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ అనంతరం టీఎన్జీవోస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణను జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ కార్యదర్శి గాజే వేణుగోపాల్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు రోజులలో జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానం నిలపాలని, ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీవత్సవ, పరిపాలన అధికారి శ్రీకాంత్ ,జిల్లా సహాధ్యక్షులు హేమ నాయక్, కోశాధికారి పాలకుర్తి సదానందం, ఉపాధ్యక్షులు జగదీశ్వర్ వేముల వెంకటేశ్వర్లు, మురళీధర్ రెడ్డి గద్దల రాజు జిల్లా నాయకులు తోట చందర్ దుర్గారావు ఇంద్రసేనారెడ్డి, మధు, రామకృష్ణ, రమాదేవి, రజిత, చిరంజీవి,కార్యదర్శి మధుచంద్ర, సంగెం యూనిట్ అధ్యక్షులు కిరణ్, సతీష్ వెటర్నరీ ఫోరం అధ్యక్షులు సత్యనారాయణ, హాస్టల్‌ఆఫీసర్స్ ఫోరం అధ్యక్షులు వీరన్న కార్యదర్శి రవికుమార్ ప్రిజన్ ఫోరం అధ్యక్షులు శివశంకర్ సిద్ధం శెట్టి అనిల్, ఎడ్యుకేషన్ ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్, గణేష్ శుక్రమియా,కవి కుమార్, నాగేశ్వరరావు, కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని పత్తేపురం గ్రామానికి చెందిన కొత్తగట్ల యాకయ్య కుమారుడు హరీష్ 25 తన సొంత గృహంలో ఫ్యానుకు ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన గ్రామంలో జరిగింది వివరాల్లోకి వెళ్తే ఫతేపురం గ్రామానికి చెందిన హరీష్ గత కొంతకాలంగా వివాహం కావడంలేదని మనస్థాపనతో బాధపడుతూ ఉండేవాడని మనస్థాపంతో ఆదివారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని మృతి చెందాడు. మృతుడి తండ్రి యాకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మహబూబా బాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ఎంపీ కవిత జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత జన్మదిన వేడుకలు కవితక్క సైన్యం వ్యవస్థాపక అధ్యక్షులు, పిఎసిఎస్ డైరెక్టర్ మహబూబాద్ పార్లమెంటు సోషల్ మీడియా ఇన్చార్జి కొయ్యేడి వెంకటేశ్వర్లు గౌడ్ ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో జన్మదిన వేడుకలు పురస్కరించుకొని కొయ్యేడి వెంకన్న ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి అనంతరం రోగులకు పండ్లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వరదోలు యాకయ్య, బాదావత్ ప్రదీప్ నాయక్, ఆకుల మల్లేష్ యాదవ్, కొయ్యేడి యాకయ్య గౌడ్, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన వైస్ ఎంపీపీ దంపతులు



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని తాటికొండ గ్రామ సర్పంచ్ వైస్ ఎంపిపి దంపతులు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే డా రాజయ్యను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వీరివెంట జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ఉద్యోగులకు పదవీ విరమణ అనేది తప్పనిసరి అని, వారు చేసిన పనులే గుర్తుండేవని ఫాదర్ డా. థామస్ కిరణ్ అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని విద్యాజ్యోతి కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా బోధించిన పేర్వారం రవీందర్ పదవీ విరమణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పదవీ, ఉద్యోగ విరమణ చేసిన రవీందర్ దంపతులను కళాశాల యాజమాన్యంతో పాటుగా అధ్యాపకులు సన్మానించారు. కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ డిప్యూటీ రిజిస్ట్రార్ నేతాజీ, సీనియర్ అధ్యాపకులు రాయపు రెడ్డి, డా. పి ఎల్లయ్య, రామక్రిష్ణ, మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.

మహాసభలు జయప్రదం చేయండి



నవతెలంగాణ-మహబూబాబాద్

కేరళలో జరిగే ఆల్ ఇండియా మహిళా సంఘం మహాసభలు జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు కందునూరి కవిత, గాడిపెల్లి ప్రమీల కోరారు. ఆదివారం మానుకోట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఐద్వా జెండా ఆవిష్కరణ, కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సావిత్రి భాగ్యమ్మ రమిల, కలమ్మ, భద్రమ్మ ఉపేంద్ర, మంగమ్మ మౌనిక, దుర్గమ్మ, విజయలక్ష్మి, వసంత, అనిత, పాల్గొన్నారు

నూతన సంవత్సర శుభాకాంక్షలు



నవతెలంగాణ-మరిపెడ

నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం మరిపెడ మండలం బీచ రాజ్ పల్లి గ్రామంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ శ్రీ గుడిపుడి నవీన్ రావు మంజులమ్మ దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, జెడ్పీటీసీ శారదా రవీందర్, వైస్ ఎంపీపీ అశోక్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రఘు, నరేష్, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితులకు 10 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

కురవి జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో చనిపోయిన చిన్న గూడూరు మండలం మంగోరు గూడెం వాసులకు 10 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి కుటుంబాల ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నల్లపు సుధాకర్ డిమాండ్ చేశారు. అలాగే ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స చేయించాలని వారిని కూడా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

సీపీకి శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై రమేష్ నాయక్

నవతెలంగాణ-దేవరుప్పుల

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో పోలీస్ కమిషనర్‌గా నూతన బాధ్యతలు స్వీకరించిన ఏ.వి. రంగనాథన్ ఐపీఎస్ ఆదివారం దేవరుప్పుల మండల ఎస్సై ఎం.రమేష్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ అధికారులను,సిబ్బందిని సమన్వయ పరుస్తూ ప్రజలతో మంచి సత్సంబంధాలు కలిగి ప్రజలతో మమేకమై పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.

